విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 06, ఏప్రిల్ 2024

నేడే శ్రీశైలం ఉగాది మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీశైలం: ప్రముఖ శైవక్షేత్రంగా శక్తిపీఠంగా విరజిల్లుతున్న శ్రీశైలం మహా క్షేత్రంలో నేటి నుండి పదవ తేదీ వరకు ఉగాది మహోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రారంభ పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు .ప్రతిరోజు వాహన సేవలు గ్రామోత్సవం ప్రత్యేక పూజలు ఆగమ శాస్త్రానుసారంగా నిర్వహిస్తారు .ఉగాది మహోత్సవాలకు మహారాష్ట్ర కర్ణాటక నుండి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకుంటున్న తరుణంలో భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలు చలువ పందిర్లు, త్రాగునీరు స్నానాలకు ప్రత్యేక ఏర్పాట్లు కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టిన భక్తులకు దేవస్థానం తరపున కావలసిన అన్ని సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందని కార్యనిర్వహణ అధికారి డి పెద్దిరాజు తెలిపారు.

మండలంలో సైకిల్ జోరు-మోట్ల రామిరెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరికలు

విశాలాంధ్ర-అవుకు: గత నాలుగు రోజుల నుండి అవుకు మండలంలో భారీగా తెలుగుదేశం పార్టీలో చేరికలతో సైకిల్ జోరు మీద ఉంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థత, మాజీ శాసనసభ్యుడు బిసి జనార్దన్ రెడ్డి మీద అభిమానంతో తెలుగుదేశం పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. స్వర్గీయ శాసనమండలి సభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి సోదరుడు సీనియర్ నాయకులు చల్లా విజయ భాస్కర్ రెడ్డి మరియు ఆయన బావమరిది మోట్ల రామిరెడ్డిలు చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేయడంతో మండలంలో సైకిల్ కి ఎదురులేకుండా పోతుంది. శుక్రవారం మండలంలోని కాశీపురం, చనుగొండ్ల,సుంకేసుల గ్రామాలలోని 250 కుటుంబాలు మోట్ల రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కాశీపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ప్రతాపరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వెంకటరెడ్డి తదితర వంద కుటుంబాలు, సుంకేసుల గ్రామంలో శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, రాంభూపాల్, రామకృష్ణ తదితర 80 కుటుంబాలు చెనగండ్ల గ్రామంలో మోహన్ రెడ్డి, కేశవరెడ్డి,పరమేశ్వర్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, ప్రతాపరెడ్డి తదితర 70 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఒక్క బీసీ జనార్దన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు. 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబును,బనగానపల్లి శాసనసభ్యుడుగా బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించుకోవడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రంలో అటు సంక్షేమం మీకు అభివృద్ధి సాధ్యమవుతుందని మనమందరము చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రమేష్, మునిస్వామి, నారాయణస్వామి, పాపోడు, పెద్ద సుబ్బయ్య, రామ్మోహన్, శివ, నారాయణ, శేఖర్, శ్రీనివాసులు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలన నుండి విముక్తి కల్పించండి- నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - నంద్యాల: రాక్షస పాలన నుండి విముక్తి కల్పించండని నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న నారా భువనేశ్వరి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా నిజం గెలవాలి యాత్రలో భాగంగా గుండెపోటుతో మృతి చెందిన కుటుంబాలని ఆమె పరామర్శించారు. నంద్యాల పట్టణంలోని విసీ కాలనీకి చెందిన గాజుల అబ్దుల్ రహీం కుటుంబాన్ని, అలాగే 13వ వార్డులో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన పార్టీ కార్యకర్త వేములపాడు గురువరాజు కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, జగన్ పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి ఫరూక్, పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఏవిఆర్ ప్రసాద్ తులసి రెడ్డి స్థానిక నాయకులు కౌన్సిలర్లు నాగార్జున జైనాభి, శ్రీదేవి, 13వ వార్డు ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ మధుసాయి,, టిడిపి పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, మాజీ కౌన్సిలర్లు మిద్దె ఉసెని, దస్తగిరి, ఉప్పరి సురేష్ తో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీకి భారీ షాక్-రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పార్టీకి రాజీనామా

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఓ.బాలిరెడ్డి ఆ పార్టీకి శుక్రవారం గుడ్ బై చెప్పారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవికి,పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటనలో తెలిపారు. వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి రాజీనామా పత్రాన్ని పంపినట్లు తెలిపారు. వైసీపీ ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా ఉన్నానని, పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశానని తెలిపారు. 2019లో కాటసాని రామిరెడ్డి గెలుపు కోసం పాటుపడ్డానని, కాటసాని, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తండ్రిఎర్రబోతుల వెంకటరెడ్డిల మధ్య సయోధ్య కూర్చి గెలుపుకు కృషి చేశానన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆ పార్టీనాయకుల ద్వారా అవమానాలు, పోలీస్ కేసులతో అరణ్యవాసం చేశానన్నారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆదేశించిన నా మనసు ఒప్పుకోవడం లేదని రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఇటిక్యాలకు చెందిన బాలిరెడ్డికి మండలంలోని ప్రత్యేక అనుచరగణంతో పాటు సీనియర్ నాయకులుగా కొనసాగుతున్నారు.

సరస్వతి నగర్‌లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు టేక్కేలో కౌన్సిలర్ కాల్వ సరస్వతి,వార్డు ఇంచార్జ్ కాలువ నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి ప్రతి గడప తిరుగుతూ ఆత్మీయంగా పలకరిస్తూ వైఎస్ ఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ 2019 ఎలక్షన్లలో ఏర్పాటు చేసిన మేనిఫెస్టోను తూచా తప్పకుండా ప్రతి ఒక్క పథకాన్ని పేద ప్రజలకు వారి గుమ్మం ముందుకే అందించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నియోజక వర్గంలో తెలుగుదేశం అభ్యర్థి ఫరూక్ 17 ఏళ్లు అధికారం చేపట్టి మంత్రి పదవులు అనుభవించి నంద్యాలకు ఒక్క శాశ్వతమైన పనిని చేయలేదన్నారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి నంద్యాలకు ఎన్నో శాశ్వతమైన పనులను చేయడమే కాకుండా నంద్యాలకు గుర్తింపు వచ్చే విధంగా సంక్షేమ అభివృద్ధిని చేశామన్నారు. 2019 ఎన్నికలలో వైఎస్ఆర్ ప్రభుత్వం గెలిచినప్పటి నుండి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం జరిగిందని, అందుకే ప్రజలు కూడా ఒకసారి ఆలోచించి మంచి చేస్తున్న వారిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా,రాష్ట్ర బెస్తసంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ నాయకులు ట్రైలర్ శివ, రమణయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండల కేంద్రం లోని మూడు రోడ్ల కూడలిలో ఎన్నికల ఫ్లేయింగ్ స్పాట్ అధికారిని జ్యోతి ఆధ్వర్యంలో పలు వాహనాలను శుక్రవారం తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అనధికార నగదు,ఇతర వస్తువులను తరలించకుండా ఎన్నికల ఫ్లేయింగ్ స్క్వాడ్ అధికారులు అనుమానం కలిగిన చోట్ల క్షుణంగా వాహనాల తనిఖీలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా తాడపత్రి వైపు నుండి జమ్మలమడుగు, బనగానపల్లెకు వెళ్లే కార్లు, ఆటోలు, ఇతర వాహనాలను క్షుణంగా పరిశీలించారు. తనిఖీలలో ఎలాంటి నగదు ఇతర వస్తువులు పట్టుబడలేదు. ఎన్నికల నిబంధనలకు లోబడి తక్కువ మొత్తంలో నగదును తీసుకు వెళ్ళచ్చని, ఎక్కువ మొత్తంలో నగదు, ఇతర వస్తువులను తీసుకు వెళ్లేవారు తప్పకుండా వాటికి సంబంధించిన బిల్లులను కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. తనిఖీల సమయంలో వాహనదారులు, ప్రజలు సహకరించాలని తెలిపారు. తనిఖీల్లో కానిస్టేబుల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం.
ఫోటో 05 కెఎన్ఎల్ 18:టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే.
విశాలాంధ్ర - వెలుగోడు :దళితుల అభివృద్ధి టీడీపీ పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే , శ్రీశైలం అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. మండలం లోని వేల్పనూరు లో మాజీ ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం వెలుగోడు ఎస్సి కాలనీ చెందిన జిల్లెల్ల ఓబులేసు , కొమ్ము మధుబాబు ఆధ్వర్యంలో బెల్లం స్వామన్న, బండి శ్రీరాములు, జిల్లెల చిన్నన్న, నందివర్గం తిమ్మయ్య, తప్పెట శ్రీరాములు తదితరులతో పాటు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గములో టీడీపీ లోకి దళిత కుటుంబాలు వెల్లువలా వచ్చి చేరుతున్నారని , ఐదేళ్ళ వైసీపీ పాలనలో దళితులకు సంక్షేమం , భద్రత కరువై అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం లో దళితవాడల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టామని, మళ్ళీ రానున్న టిడిపి ప్రభుత్వంలో దళితుల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నంద్యాలలో అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర - నంద్యాల: ముద్దనూరు థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి,పుట్టుకతోనే ఎముకలను కొరికి తినేసే కన్జనిటల్ కొలిస్టియటోమా అనే అరుదైన వ్యాధితో బాధ పడుతున్న 14ఏళ్ల వెంకట మనోజ్‌కు ఓ నర్సింగ్ హోమ్‌లో గురువారం విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. త్రీడీ రీ కన్స్ట్రక్షన్ సిటీ స్కాన్ ద్వారా కుడివైపు చెవి చుట్టూ ఉన్న ఎముకలను తినేస్తూ పెరుగుతూ వచ్చిన చెవి ఎముక ట్యూమర్‌ను గుర్తించడం జరిగింది. ఈ అబ్బాయి ముఖ పక్షవాతం, చెవి నొప్పి 15 రోజుల కిందట మొదలై ఇబ్బంది పడ్డాడు. లక్షల్లో ఒకరికి వచ్చే ఈ అరుదైన జబ్బుకు డాక్టర్ మధుసూదన్ రావు సారథ్యంలో డాక్టర్ మణిదీప్, డాక్టర్ రోహిత్ లతో కలిసి 4 గంటల పాటు ఆపరేషన్‌ను చేయడం జరిగింది. శస్త్ర చికిత్సలో భాగంగా మోడీఫైడ్ రాడికల్ మాస్టాయిడెక్టమీ,టింపనో ప్లాస్టి, ఆశికులో ప్లాస్టి, అ త్యంత ముఖ్యమైన ముఖనరంపై ఒత్తిడి తగ్గించే డికంప్రెషన్ వంటి నాలుగు రకాల ఆపరేషన్లు చేశారు. భవిష్యత్తులో ఈట్యూమర్ మెదడుకు పాకి అపాయం జరగ కుండా చేయగలిగారు. ఆపరేషన్ జరగగానే వంకర పోయిన మూతి సాధారణ స్థితికి. పెద్ద నగరాల కార్పొరేట్ ఆసుపత్రుల్లో జరిగే ఈ అరుదైన శస్త్రచికిత్స నంద్యాలలో నిర్వహించడం ప్రశంసనీయమని శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ మధుసూదన్ రావు బృందానికి నంద్యాల వైద్యులు అభినందనలు తెలిపారు.

గొప్ప సంఘ సంస్కర్త డా.బాబు జగ్జీవన్ రామ్-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, దేశ తొలిఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డా.బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎన్నో రకాలుగా సేవలు అందించి అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. షెడ్యూల్ కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అందే విధంగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన నడిచిన బాట, చూపిన సంస్కరణలు నేటి తరానికి, యువతరానికి ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి దిలీప్ భాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై కృషి చేద్దాం- సీపీఐ

విశాలాంధ్ర-నందికొట్కూరు: బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జైభీమ్ పార్కు నందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సీపీఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తిలు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర సమరయోధుడు,భారత తొలి ఉప ప్రధాని, సమసమాజ స్థాపనకు కృషి చేసిన కృషీవలుడు అన్నారు.రాజ్యాంగం అమలు కోసం చట్ట సభల్లో పోరాటం చేశారని, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో కల్పించిన హక్కుల అమలుకోసం కృషి చేశారన్నారు.కుల రహిత సమాజం కోసం అహర్నిశలు పోరాటం కొనసాగించారనీ,బాబు జగ్జీవన్ రామ్ సామజిక, సంఘసంస్కర్త అని వారు కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు దినేష్, వినోద్ , ఐసా నాయకులు రంగస్వామి, ఏఐటీయూసీ నాయకులు రమేష్ , పాల్గోన్నారు.

ఎన్నికల నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : ఎన్నికల నియమ నిబంధనలను అభ్యర్థులుతప్పకుండా పాటించాలని ఆళ్లగడ్డ రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్రెడ్డి అన్నారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆళ్లగడ్డ అసెంబ్లీ టీడీపీ, వైసీపీ ఎమ్మె ల్యే అభ్యర్థులుగా బరిలో ఉన్న భూమా అఖిల ప్రియ, గంగుల బిజేంద్రారెడ్డిలతో ఆళ్లగడ్డ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్ రెడ్డి వేరువేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎన్నికల ప్రచారంలో పాటించవలసిన నియమ నిబంధనలపై ఆర్ ఓ మరియు పోలీస్ అధికారులు వారికి సూచనలు చేయడం జరిగింది. నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వారిని మీరు ప్రచారాల్లో ఉపయోగించకూడదని వారిని వెంటనే నియోజకవర్గం నుంచి పంపించి వేయాలని లేకపోతే తమ దృష్టికి వస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రచారాలకు పోలీసుల అనుమతి తప్పనిసరన్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దన్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మీదేనన్నారు. ఇరు పార్టీలకు సంబంధించిన మీ నాయకులను వివాదరహితంగా మాట్లాడేలా చూడాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ షేక్ నజీర్‌అహ్మద్, డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్, సిఐలు రమేష్ బాబు, హనుమంతు నాయక్, ఎస్సైలు నగీన, నరసింహులు, రామాంజనేయరెడ్డి, ఎన్నికల డిప్యూటీ తాహసిల్దారు చంద్రశేఖరయ్య, రవీంద్ర ప్రసాద్ , రాజీవ్ రెడ్డి, ఇరు పార్టీల న్యాయవాదులు శ్రీనాథ్ రెడ్డి, శివరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుండి వైసీపీలోకి వలసలు - మాజీ మంత్రి శిల్పా

విశాలాంధ్ర - నంద్యాల నంద్యాల పట్టణంలో టీడీపీని వీడిన గాండ్ల వంశానికి చెందిన 90 కుటుంబాలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎస్పీ మోహన్ రెడ్డి ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.గాండ్ల వెంకటరత్నం, గాండ్ల జగన్ మోహన్, మాజీ కౌన్సిల్ గాండ్ల రాజేశ్వరి, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, సుధీర్, రమణారావు, రామన్న, నాగేశ్వరరావు, సుంకరి ఎల్లారెడ్డి, బాలాజీ, రమణ, ఉపేంద్ర, జంబులయ్య, ప్రశాంతి వారి కుటుంబ సభ్యులు చేరడం జరిగింది. వీరందరికి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మాజీ కౌన్సిలర్ నంద్యాల పట్టణ రెండవ క్లస్టర్ అధ్యక్షుడు పున్నాశేషయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ గాండ్ల రమణ, వారి వంశీకులు, కుటుంబ సభ్యులు ఒకే మాట, ఒకే నాయకత్వంలో ఉంటూ మాట తప్పని వారిగా పేరు ఉందన్నారు. మాజీమంత్రి ఎస్పీ సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్పీమోహన్‌రెడ్డి కుటుంబంతోగాండ్ల కుటుంబ సభ్యులకు సన్నిహిత సంబంధం ఉందన్నారు. ఎస్పీ కుటుంబంతో ఎన్నో సంవత్సరాల నుండి రాజకీయంగా, వ్యక్తిగతంగా అనుభందం కొనసాగిస్తున్న గాండ్ల కుటుంబ సభ్యులు ఎస్పీ మోహన్ రెడ్డి సూచనలు, సలహాల మేరకు, నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఎంతో శుభపరిణామం అన్నారు. పార్టీలో చేరిన వీరందరిని ఎస్పీ కుటుంబం ఎలా చూసుకుంటుందో అలాగే శిల్పాకుటుంబం చూసుకుంటుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో నంద్యాలలో ఎమ్మెల్యేగా శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో వైసీపీ మెజార్టీకి కృషి చేయాలి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : సంక్షేమ పథకాలు కొనసాగాలని ప్రజలు మనస్పూర్తిగా కోరుకుంటున్నారని ఆళ్లగడ్డ వైసీపీ ఎన్నికల పరిశీలకులు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ డా.రామలింగారెడ్డి స్వగృహంలో మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్లతో కలిసి మే 13న జరిగే ఎన్నికల్లో వైసీపీకి మెజారిటీ వచ్చే విధంగా చేయాల్సిన వ్యూహంపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 27 వార్డులలో వైసీపీకి అధిక మెజార్టీ వచ్చే విధంగా కౌన్సిలర్లు అందరూ కృషి చేయాలన్నారు. కౌన్సిలర్లు, ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి వార్డు వార్డు పర్యటించి గడపగడపకు తిరగాలని ప్రతి ఇంటికి చేరిన లబ్ధి గురించి వివరించాలన్నారు. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 129 హామీలు ఇచ్చారని అందులో 128 హామీలు నెరవేర్చారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించాలన్నారు. రెండేళ్ల పాటు మన కౌన్సిల్ ఉంటుందని,మన మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో వైసీపీకి మెజార్టీ వచ్చే విధంగా మనమంతా కృషి చేయాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్లు గోట్లూరు సుధాకర్ రెడ్డి, బాలబ్బి, వరాలమ్మ, వెంకటసుబ్బమ్మ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహించిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

విశాలాంధ్ర-నందికొట్కూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా నందికొట్కూరులోని సాయిబాబా పేట 16,17వ వార్డుల్లో శుక్రవారం ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గడప గడపకు వెళ్లి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా పట్టణంలోని సాయిబాబా దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు వెళ్ళి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.ధార సుధీర్, నంద్యాల జిల్లా ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిల గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.వైసీపీ ప్రభుత్వంలో జగనన్న చేసిన సంక్షేమం మరియు ఎన్నడూ లేని విధంగా పట్టణ అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, పట్టణ ఉపాధ్యక్షులు చింతా విజ్జి, 17వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వా శివరామకృష్ణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, డి.రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, మిడ్తూరు మండల సింగిల్ విండో చైర్మన్ నాగ తులసి రెడ్డి, తిరుమలేశ్వర రెడ్డి, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, శ్రీ నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, బి.సీ నాయకులు కాళ్ళూరి శివ ప్రసాద్, ఎస్సీ సెల్ యాట ఓబులేసు, చరణ్ తేజ, జిల్లా ఎక్జిక్యూటివ్ సభ్యురాలు సులోచనమ్మ, ముచ్చుమర్రి భాష, ఆశాం, భార్గవ తేజ, చింతా నాగేంద్ర, తదీతరులు పాల్గొన్నారు.

నేడు నాగాలూటికి నారా భువనేశ్వరి రాక

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజకవర్గం పరిధిలోని నాగాలూటికి నేడు మధ్యాహ్నం 2 గంటలకు నిజం గెలిచింది కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రావడం జరుగుతుందని టీడీపీనాయకులు గోకారి శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగాలూటి గ్రామంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వస్తున్నారని ఈమెతో పాటు నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హాజరవుతున్నారని కాబట్టి నందికొట్కూరు నియోజవర్గ టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో హాజరైన బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

విశాలాంధ్ర-నందికొట్కూరు : నియోజవర్గ పరిధిలోని మిడుతూరు మండలం 49 బన్నూరు గ్రామం నందు గ్రామదేవత కర్రెమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈవేడుకలు ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయన కు గ్రామ ప్రజలు, బాణ సంచనతో పూల తో ఘనంగా స్వాగతం పలికి తప్పెట్లతో అమ్మవారి దేవాలయం వరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు బలరాముడు,సుదర్శన్ రెడ్డి మాజీ సర్పంచ్ వెంకటరమణ,శ్రీనివాసులు, సాంబశివుడు,షేక్ హరీష్, చందమాల శ్రీనివాసులు,శివన్న, చెవులస్వామి దాసు, పెద్ద ఆంజనేయులు, సోమేశ్వర రావు, నాగన్న,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వా శివరామకృష్ణా రెడ్డి,మండల కన్వినర్ తువ్వా లోకేశ్వర రెడ్డి,పీరుషాబ్ పేట సోసైటీ చైర్మన్ తమిదల నాగతులసి రెడ్డి, జేసీఎస్ మండల కన్వినర్ రవికుమార్,చౌట్కూరు గోపాల్‌రెడ్డి వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరోమారు కాటసానిని ఎమ్మెల్యేగా గెలిపించండి

విశాలాంధ్ర-పాణ్యం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన కాటసానినీ మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి సతీమణి కాటసాని ఉమా మహేశ్వరమ్మ అన్నారు. మండల పరిధిలోని కొండజూటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు వంచుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ ప్రజలను కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్,సచివాలయ వ్యవస్థతో సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చిన జగనన్నను ముఖ్యమంత్రిగా వచ్చే ఎన్నికల్లో గెలిపించాలన్నారు.వాలంటీర్లపై చంద్రబాబు విషంచిమ్ముతూ అవ్వ తాతలకు పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకోవడం చాలా దారుణమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మండే ఎండు టెండల్లో పింఛన్లు తీసుకోవడానికి వస్తు చాలామంది మృత్యువాత పడ్డారన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ ఓటుతో టీడీపీకి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ, సర్పంచు సుజీత్‌రెడ్డి, ఎంపీపీ హుస్సేన్‌బి, వైస్ ఎంపీపీ పార్వతమ్మ, వెంకటేశ్వర్లు,కార్పొరేటర్ రేణుక, మాజీ జడ్పీటీసీ,సూర్యనారాయణ రెడ్డి,మండల సచివాలయ కన్వీనర్ సుమంత్ రెడ్డి,జయ చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ఒకవైపు పార్టీలో చేరికలు మరోవైపు

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తునే పార్టీలో చేరికలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన సుమారు 50 కుటుంబాలు టీడీపీ యువనేత భూమా విఖ్యాత రెడ్డి, భార్గవ రామ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి పచ్చ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు అళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ శిరివెళ్లలోని ఆకుతోట వీధిలో మాజీ జెడ్పీటీసీ యామ గుర్రప్ప టీడీపీ సీనియర్ యువనేత సూర రామ అధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇటీవల పార్టీలోకి చేరికలు ఎక్కువ అయ్యాయని ప్రచారంలో సైతం భూమా అఖిలప్రియ ముందున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. శిరివెళ్ల ప్రచారంలో యర్రగుంట్ల చేరికలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యకర్త మృతికి సంతాపం

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని నగళ్ళపాడు కు చెందిన టిడిపి కార్యకర్త ఓబులేసు (35) కడప జిల్లా రాజుపాలెం మండలం కూలూరు గ్రామ సమీపంలో జరిగిన ప్రమాదంలో ప్రమాదవశాత్తూ ట్రాక్టర్‌కింద పడి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ నియోజకవర్గ టిడిపి యువనాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబీకులకు తమ ప్రగాడ సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలఅండగా ఉంటామని హామీ ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.

జనం మనం పార్టీ జిల్లా అభ్యర్థుల టికెట్లు ఖరారు

విశాలాంధ్ర-నంద్యాలఅర్బన్ : నంద్యాల పట్టణంలోని జనం-మనం పార్టీ ఉమ్మడి జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో 2024లో జరగబోవు ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని జనం మనం పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి,రాయలసీమ కో-ఆర్డినేటర్ ఉరుకుంద ప్పజిల్లా పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించారు. నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి ఐ జె వెంకటరమణ, నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి కటికల కిషోర్, బనగానపల్లె అసెంబ్లీ అభ్యర్థి ప్రముఖ న్యాయవాది శ్రీమతి తులసీశ్వరమ్మ, పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి మాల దాసు, ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి జజ్జారి మరియదాసు అభ్యర్థులకు టికెట్లు కేటాయించారు. జనం మనం పార్టీ తరపున పోటీచేయు అభ్యర్థులు అందరు సామాన్య కుటుంబాల నుండి వచ్చిన వారేనన్నారు. ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 06, ఏప్రిల్ 2024

బసు షెల్టర్‌లో కొనసాగుతున్న మార్ల మడికి సెబ్ చెక్ పోస్ట్

విశాలాంధ్ర-హెూళగుంద: కర్ణాటక , మహా రాష్ట్ర,తెలంగాణ రాష్ట్రాల నుండి అక్రమ సార రవాణా కాకుండా రాష్ట్ర సరిహద్దుల్లో సెబ్ చెక్పోస్టులను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించింది. మండలంలోని మార్లమడికి చెక్ పోస్టులు సీఐ, ఎస్సై, పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.అయితే చెక్పోస్ట్ కు జిల్లాఉన్నతాధికారులు పక్కాభవనం నిర్మించక పోవడంతో బసు షెల్టర్ లోనే చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. జీఆర్వై నిధులతో నిర్మించిన బస్సు షెల్టర్ ప్రయాణికుల కోసం నిర్మించారు. చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ప్రయాణికులు చెట్లను ఆశ్రయించి వాహనాల్లో ప్రయాణం చేస్తున్నారు. చెక్ పోస్ట్ సిబ్బంది ఇరుకు గదుల్లో ఉన్న బస్సు సెంటర్‌లోనే రోజువారి విధులు నిర్వహిస్తున్నారు.వాహనాల రాకపోకలు వల్ల విపరీతమైన దుమ్ము రావడంతో ముక్కు మూసుకోవాల్సిందేనని ప్రజలు ఆరోపించారు. సిబ్బంది కోసం తాత్కాలికంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు, సీఐ విడిదీ కోసం ఇనుప రేకుల షెడ్లను నిర్మించడం వల్ల ఎండలకు తట్టుకోలేకపోతున్నామని దీనివల్ల ఉక్కిరిబిక్కిర వుతున్నామని సిబ్బంది తెలిపారు. సిబ్బందికి మంచినీరు లేకపోవడంతో సమీపంలోని హెులగుంద, కర్ణాటక రాష్ట్రంలోని ఉత్తనూరు, మాట సూగూరు వెళ్లి మంచి నీటిని తీసుకు వస్తూన్నామంటున్నారు. ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం రాకుండా తనిఖీలు ముమ్మరం చేశారు. కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమసార రవాణా కాకుండా ఉండడానికి జిల్లా ఉన్నతాధికారులు రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. చెక్ పోస్ట్ వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు.

పత్తికొండ సీపీఐ అసెంబ్లీ అభ్యర్థిగా పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమి బలపరుస్తున్న పత్తికొండ నియోజకవర్గం సీపీఐ అసెంబ్లీ అభ్యర్థిగా పి. రామచంద్రయ్యను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ప్రకటించారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన ఇండియా కూటమి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇండియా కూటమి లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ ఒక పార్లమెంట్ స్థానానికి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు తమ అభ్యర్థులను పోటీలో నిలుపుతున్నామని, అందులో పత్తికొండ నుండి పి. రామచంద్రయ్య ఎన్నికల బరిలో నిలుస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేసేవారిని అసెంబ్లీకి పంపాలన్నారు. అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ప్రజా పోరాటాలు చేపట్టే వారిని ఆదరించాలన్నారు. జిల్లాలో పత్తికొండ నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, గత పాలకులు ఈ ప్రాంత అభివృద్ధికి ఏమాత్రం కృషి చేసింది లేదన్నారు. సిపిఐ పోరాట ఫలితంగానే హంద్రీనీవా ప్రాజెక్టు సాధించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత రైతులు టమోటా పంటను ఎక్కువ సాగు చేస్తారని, టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని కేవలం ఎన్నికల నినాదంగా మాత్రమే హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసింది లేదన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసే తనను ఆదరిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత

వీణా విజయరామరాజుకు ఘననివాళి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : తన జీవితకాలం మొత్తం ఉపాధ్యాయ ఉద్యమానికి, సంక్షేమానికి పాటుపడిన త్యాగశీలి వీణా విజయరామరాని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు కొనియాడారు.ఉద్యమాలే ఊపిరిగా, పోరాటమే మార్గంగా అలుపెరగని సుదీర్ఘ పోరాట బాటలో సూత్రబద్ధ వైఖరితో కరుడుగట్టిన సైదాంతిక విలువలతో సాధించి పెట్టిన త్యాగఫలమే నేటి మెరుగైన, భద్రతతో కూడిన ఉపాధ్యాయ జీవనమన్నారు. అమరుల ఆశయ సాధనకై వారి వారసులుగా కంకణ బద్ధులై పనిచేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పురోభివృద్ధికి ప్రతికార్యకర్త నాయకుడు పని చేయాలన్నారు. సంఘ పురోభివృద్ధికి కృషిచేసిన త్యాగధనులను స్మరించుకుంటూ వీణ విజయరామరాజు వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించిన ఎస్టీయూ నాయకులు. ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు ప్రసన్నరాజు, అడివన్న, ఎల్లప్ప, నాగభూషణం, తిమ్మరాజు, రామచంద్ర, ఉరుకుంద చారి, నీలకంఠ, సురేష్, వీరేష్, శంకర్, చిన్న తిమ్మన్న, రంజాన్, తులసీరామ్, రవి ప్రకాష్ పాల్గొన్నారు.

జడ్‌పీ కార్యాలయంలో..

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్ర వారం బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుక లు జిల్లా పరిషత్ జడ్పీ సీఈవో జి నాసరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రావు చేసిన పోరా టాలను సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఆయాస శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్తుల దాహార్తిని తీరుస్తున్న సీపీఐ నాయకుడు

విశాలాంధ్ర-తుగ్గలి: మండలం పరిధిలో హుసేనాపురంలో గత కొంతకాలంగా నీటి ఎద్దటి కారణంగా గ్రామస్తులు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నుండి బిందెలతో వెళ్లి నీళ్లను తెచ్చుకునేవారని గ్రామస్తులు తెలిపారు. గ్రామ ప్రజలు పడుతున్న కష్టాలను చూసిన సీపీఐ నాకకుడు సుల్తాన్ గ్రామ ప్రజల కన్నీటి తాగునీటి కష్టాలను తీర్చేందుకు గ్రామ పంచాయతీలోని ప్రజలకు వర్షాకాలం వచ్చే వరకు ఉచితంగా తాగునీటి ట్యాంక్‌లను సరఫరా చేసేందుకు కృషి చేస్తుండడంతో కడమకుంట్ల గ్రామ పంచాయతీలోని ప్రజలు హర్షభావం వ్యక్తం చేస్తున్నారు.

విధుల వత్తిడితోనే అంగన్‌వాడీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర - ఆస్పరి : డ్యూటీ టెన్షన్ తట్టుకోలేక అనారోగ్యానికి గురైన అంగన్‌వాడీ టీచర్ చివరకు ప్రాణం కోల్పోయింది. వివరాల మేరకు మండల కేంద్రంలోని స్థానిక అంగనవాడి కేంద్రం -2 లో బిణిగేరి గ్రామానికి చెందిన జయ్యమ్మ(52) అంగన్‌వాడీ కార్యకర్త గా పనిచేస్తోంది. రోజు మాదిరిగానే గురువారం ఉదయం అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్త జయమ్మ విధుల్లో ఉండగా అనారోగ్యానికి గురై కుప్పకూలిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు, అంగన్వాడి సిబ్బంది కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లోని మృతి చెందింది. మృతురాలు జయ్యమ్మ కు భర్త, కొడుకు,కూతురు ఉన్నారు. వీళ్ళందరు కూడా వికలాంగులే. అంగన్వాడీ కార్యకర్త జయమ్మ నెల వారి జీతంతోనే వారి కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్నారు. మరణాన్ని తట్టుకోలేక వికలాంగులైన భర్త, పిల్లలు రోదిస్తున్న తీరును చూసిన వారంతా కంటతడిపెట్టి అయ్యో అనుకున్నారు. బిణిగేరి గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి. మృతి వార్త తెలుసుకున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు జయ్యమ్మ పార్థవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. జయమ్మకు అంగవైకల్యం ఉన్న విధుల్లో మాత్రం సక్రమంగా నిబద్ధతతో పనిచేసేదని వారు పేర్కొన్నారు. పనిఒత్తిడి కారణంగానే జయమ్మ మృతి - ప్రభుత్వం రూ.5 లక్షలు చెల్లించాలి... ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ల పని ఒత్తిడి కారణంగానే అంగన్వాడీ కార్యకర్త జయమ్మ మృతి చెందిదని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి, సిఐటియు జిల్లా నాయకులు హనుమంతు, మండల కార్యదర్శి రామాంజనేయులు ఆరోపించారు. శుక్రవారం అంగన్వాడీ కార్యకర్త జయమ్మ పార్థవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది అంగన్వాడీ కార్యకర్తలు పని ఒత్తిడికి గురై అనారోగ్యంతో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతం మూరెడు పని బారెడు అన్నట్లు అనేక సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో అంగన్వాడీ కార్యకర్తలు పని చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం జయ్యమ్మ కుటుంబానికి రూ.5 లక్షలు పారితోషకం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి అంగన్వాడీ ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొత్త మంచినీటి బోరు వేయండి

విశాలాంధ్ర-హెూళగుంద: పంచాయతీ పరిధిలోని మూసాక్యాంపులో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నదని ప్రజలు శుక్రవారం ఆరోపించారు. మంచి నీటి బోరులేక రోజు వ్యవసాయబోర్ నీటిని ద్విచక్ర వాహనాలు తీసుకువస్తున్నామని వాపోయారు కిలోమీటర్ దూరంలో ఉన్న ఎల్ ఎల్ సి దిగువ కాలువలో ఉన్న కలుషిత నీటిని తాగడంతో జలుబు, దగ్గుతో అనారోగ్య పాలవుతున్నామని ప్రజలు పేర్కొన్నారు. వ్యవసాయ బోరు బావుల ఉప్పులేటిని తాగడంతో శరీరం దుద్దర్లు లేస్తున్నాయని దీనివల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రజలు పేర్కొన్నారు. సీసీ రోడ్డులేక తీవ్రఇబ్బంది పడుతున్నామని వర్షాకాలంలో జిగుటు మట్టిలో నడవడంతో కాలుజారి కిందపడి ప్రమాదాలకు గురయ్యామని అన్నారు.వీధి దీపాలు ,మరుగుదొడ్లు, పాఠశాల, బస్సుషెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల నేటీ దాహం ఎక్కువైందని అందుకోసంసంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మూసా క్యాంపులోనెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే తీర్చాలని విజ్ఞప్తి చేశారు. మంచినీటి బోరు వేసి కొత్త ట్యాంకు నిర్మించి విద్యుత్ మోటార్ బిగిస్తే ఎంతో అనుకూలమవుతుందని ప్రజలు కోరారు.

మూడు ట్రాక్టర్లు లారీ పట్టివేత

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : శుక్రవారం తెల్లవారుజామున డోన్ దగ్గర అక్రమంగా నాపరాయి మజిల్ చిప్స్ ను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు అధిక లోడు రాయల్టీ ఉన్న ఎక్కువ తీసుకెళ్తున్న లారీని సీల్ చేయడం తరువాత ఒక్కొక్క ట్రాక్టర్‌కి రూ.10 వేలు, లారీకి రూ.10 వేలు చొప్పున రూ.40 వేలు గురువారం గార్గేయపురం దగ్గర మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసి తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఉంచడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. ఒక్కో వాహనికి రూ.20 వేల చొప్పున రెండు టిప్పర్లకు రూ.40 వేలు, మొత్తం రూ.80 వేల అపరాధ రుసుము రుజువు చేసి వాటిని విడుదల చేయడం జరిగింది. ఈ తనిఖీలో రాయల్టీ ఇన్స్పెక్టర్ మురహరి విజిలెన్స్ రాయల్టీ నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం

విశాలాంధ్ర -కౌతాళం : తెలుగుదేశం పార్టీ అధిష్టానం బడుగు బలహీన వర్గాలకు మంచి అవకాశం కల్పించిందని దీనినిఅందరూ కలసి సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి బాటలు వేసుకుందామని మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కౌతాళంలోని అత్తర్ వీధి, వైయస్సార్‌నగర్, ఎన్టీఆర్ నగర్, లలో పర్యటించి ప్రచారం చేశారు.బడుగు బలహీన వర్గాలకు చెందిన వాడినని పేదల కష్టాలు బాధలు సమస్యలు అనుభవించానని, రాబోయే ఎన్నికలలో గెలుపుకు సహకరిస్తే అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఉళ్లిగయ్య, తెలుగు యువత నాయకులు సురేష్, సతీష్, సిద్ధప్ప,ఎరిగేరి రామలింగ, కురువవీరేష్, జనసేన మండల అధ్యక్షులు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బాబూ జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బాబూ జగ్జీవన్ రామ్ అని, అటువంటి మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడమే నిజమైన నివాళి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.శుక్రవారం డా.బాబూ జగ్జీవన్‌రామ్ 117వజయంతి సందర్భంగా నగరంలోని ఆర్ఎస్ రోడ్డు కూడలిలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగలక్ష్మీదేవి, సెట్కూర్ సీఈఓ రమణ, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పరిషత్తు : అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ అన్నారు. శుక్రవారం వైసీపీ పార్టీ కార్యాలయం లో, బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ గారు మాట్లాడుతూ,అణగారిన ప్రజల సమాన హక్కులకోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. అని అన్నారు.అయన ఆశయాలను స్ఫూర్తి గా తీసుకొని,ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్నది చంద్రన్న పాలనే ఆధైర్య పడకండి-కేఈ శ్యాంబాబు

విశాలాంధ్ర -క్రిష్ణగిరి : మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రానున్నది చంద్రన్న పాలనే ఎవరు అధైర్య పడకండి అని పత్తికొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కే ఈ శ్యాంబాబు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని లాలుమన్ పల్లె ,చిట్యాల గ్రామలలో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ఆయన తెలియజేసి సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన దుర్మార్గమైన పాలన కొనసాగుతుంది ఈ విషయాన్ని అందరూ గమనించాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే చంద్రబాబు ముఖ్యమంత్రై రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా రూపుదిద్దుతాడని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు తెలంగాణను అభివృద్ధి చేసింది చంద్రబాబు కాదని ఆయన అన్నారు. మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలో గుర్తింపు పొందే రాష్ట్రంగా తీసుకొస్తారన్నారు . జగన్ తాడేపల్లి ప్యాలెస్ లో సంక్షేమం పేరుతో బటన్లు నొక్కడం తప్ప వేరొక అభివృద్ధి చేయలేదని ఆయన విమర్శించారు. వైసీపీ పాలనలో రహదారులు కనపడలేదా ఎంత అద్వానా పరిస్థితిలో ఉన్నాయో ఒక్కసారి గమనించాలని ఆయన ఎద్దేవ చేశారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే సమస్యలు కోకోలుగా పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితి మనమందరం చూస్తున్నామన్నారు. సంక్షేమం అంటూ అన్ని కులాలకు సంబంధించిన కార్పొరేషన్లను లూటీ చేసిన ఘనత జగన్ కి దక్కిందని ఆయన విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి యువతకు ఉపాధి చూపించలేని విధంగా వైసిపి పాలన కొనసాగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి ఒక గ్రామం కూడా అభివృద్ధి చేయలేదు అబద్దాలు చెప్పడంలో ఎమ్మెల్యేకు ఎవరు సాటిరారని ఆయన అన్నారు. ఏది ఏమైనా మనమందరం సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని అందరిని మనస్ఫూర్తిగా ఆయన కోరారు.

ఉపవాస దీక్షలతో మసీదుల కిటకిట

విశాలాంధ్ర-హెూళగుంద: పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నెలపాటు ఎంతో దీక్షతో కటోర ఉపవాసం పాటిస్తారు. నిత్యం ఐదు పూటలు నమాజును ఆయామసీదుల్లో చేస్తారు .రంజాన్ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా అహలేహదిస్ మసీదులు, ఆహెలే సున్నతుల్ జమాత్ మసీదులు, తబలి జమాత్ మసీదులు రంజాన్ మాసఉపవాస దీక్షలు ముస్లిం సోదరులతో కిటకిటలాడాయి.మహిళలు కూడామసీదులకు వచ్చి ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా మౌల్వి ఖలీలుల్లా ఫై జి ఉపన్యాసిస్తూ ముస్లిం సోదరి సోదరమణులు రంజాన్‌మాసంలో పేదలకు దానధర్మాలు చేసి ఆదుకోవాలన్నారు.ప్రజలు దైవచింతనతో మెలగాలని ప్రపంచశాంతి కోసం అందరూ కృషి చేయాలన్నారు.

సినీపక్కిలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర- కోడుమూరు: సినీ పక్కిలో కర్ణాటక అక్రమమద్యం తరలిస్తూ అడ్డంగా సెబ్ అధికారులకు దొరికిపోయిన సంఘటన శుక్రవారం కోడుమూరు పట్టణంలో చోటుచేసుకుంది.నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు సెబ్ కార్యాలయ పరిధిలోని కోడుమూరు-కర్నూలు రహదారిలో సెబ్ అధికారులు నిర్వహిస్తున్న తనిఖీలలో సినిమాలో ఎర్ర చందనం తరలించే రీతిలో సినిమా ఫక్కీలో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఒక వాహనాన్ని పట్టుకొని,ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ రామాంజనేయులు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆయన స్థానిక సెబ్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కర్నూలు ఎస్పి కృష్ణకాంత్,జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి నాగ రాజు,అడిషనల్ ఎస్పి కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఎస్ రవి కుమార్ సూచనల మేరకు కోడుమూరు పట్టణ శివారులోని గాయత్రి భారత్ పెట్రోలియం బంక్ దగ్గర వాహనాల తనిఖీల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కడగందొడ్డికి చెందిన హరీష్‌గౌడ్ అనే వ్యక్తి మారుతి సుజుకి సూపర్ క్యారియర్ వాహనం వెనక భాగంలో ప్రత్యేకంగా తయారు చేయించిన బాడీ కింద భాగంలో 33 బాక్సులలో 3168 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు తరలిస్తూ పట్టుబడ్డారని వివరించారు. సినీ పక్కిలో తరలిస్తున్న మద్యంవిలువ దాదాపు రూ.2 లక్షల ఉంటుందని చెప్పారు. నిందితుడు హరీష్ గౌడ్ పై కేసు నమోదు చేసి,కర్నూలు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామని తెలియజేశారు.ఈ దాడులలో ఎస్ఐ అలిబేగ్,హెడ్ కానిస్టేబుల్ హనుమంతు,సిబ్బంది శంకర్ నాయక్,విరూపాక్షి రెడ్డి,వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దాహం తీర్చండి మహాప్రభో..!

విశాలాంధ్ర-తుగ్గలి: త్రాగడానికి నీరు అందుబాటులో లేక తమకాలనిలో నీరురాక దాహం తీర్చండి మహాప్రభో అని ప్రజలు అధికారులను, నాయకులను వేడుకొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో గత వారం రోజులనుండి కుళాయిలు లో నీరు రాక త్రాగడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ గ్రామాన్ని ఎమ్మెల్యే శ్రీదేవి దత్తత తీసుకున్నప్పటికీ గ్రామ అభివృద్ధి కోసం ఏమి చేసింది లేదని గ్రామస్తులు వాపోయారు.ఇదే విషయాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రను కూడా ఈ గ్రామంలో మహిళలు అడ్డుకోన్న విషయం అందరికీ తెలిసిందే ఇంత జరిగినప్పటికీ ఎమ్మెల్యే ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు కలిసి జియో మైసూర్ కంపెనీ వారిని వేడుకోగా గ్రామంలో త్రాగడానికి నీరు అందివ్వడానికి ఒక లారీ ట్యాంకర్ ను ఏర్పాటు చేసినట్లు పంచాయతీ వారు ఒక ట్రాక్టర్ ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే జొన్నగిరి గ్రామంలో 5000 ఓటర్లు కలిగి ఉన్నారని వీరందరికీ ఈ నీరు సరిపోవడం లేదని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఫలితం శూన్యమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామానికి నీటి సౌకర్యం కల్పించకపోతే గ్రామంలోని ప్రజలు ఎండ వడ దెబ్బకు అనారోగ్య పాలయ్యే అవకాశం లేకపోలేదు అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మరొక రెండు తాగునీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.లేకపోతే గ్రామంలోని మహిళలందరూ కలసి బిందెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తామన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. యువకుడు మృతి

కురువ కిశోర్

విశాలాంధ్ర-ఆస్పరి : రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడికి గాయాలు కాగా, మరో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మండల పరిధిలోని కారం మంచి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని తురువగల్లు గ్రామానికి చెందిన కురువ కిషోర్(18), కురువ గోవిందు లు కడివేల్లలో బంధువులతిరుగుపెళ్లి చూసుకొని తురువగల్లు గ్రామానికి మోటార్ సైకిల్‌పై తిరిగి వస్తున్నారు. అలాగే బెల్లందొడ్డి గ్రామానికి చెందిన ఉప్పర వీరాంజనేయులు,వీరన్నలుఆస్పరిలో తిరిగిపెళ్లి చూసుకొని బెల్లందొడ్డి గ్రామానికి మోటార్ సైకిల్‌పై తిరిగి వెళుతుండగా అగ్రహారం కారుమంచి గ్రామాల మధ్యన రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో తురువగల్లు గ్రామానికి చెందిన కిషోర్(18) తలకు బలమైన గాయం కాగా అక్కడికక్కడే మృతిచెందాడు. గోవిందుకు చేయి విరిగిపోయింది. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నరసింహులు కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-గోనెగండ్ల: 2003 సంవంత్సరం పది బ్యాచ్ తనస్నేహితుడు నరసింహులు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబానికి ఆదుకోవాలని పూర్వపు పది విద్యార్థులు రూ.53వేలు ఆర్థికసాయం అందజేశారు. సదరు మొత్తాన్ని గురువులు సుబ్రహ్మణ్యం, రామన్‌ల చేతుల మీదుగా ఆర్థికసాయ అందజేశారు.ఈసందర్భంగా గురువులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నరసింహులు కూతురు కు 5వతరగతి వరకు చదువించేదుకు తన వంతుగా కృషి చేస్తామన్నారు.అలాగే గురువు రామన్‌మాట్లాడుతూ తన వంతుగా కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పూర్వపు పది విద్యార్థులు రఫీ, రామ్మోహన్,రఫీ, బేతాళ హుస్సేన్ సాహెబ్, షఫీభాషా, అక్బర్,మద్ది, చంద్రశేఖర్,చంద్ర, మహమ్మద్, అలీ,2003విద్యార్థులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి..ఆలూరును అభివృద్ధి చేసి చూపిస్తా-వీరభద్ర గౌడ్

విశాలాంధ్ర - చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గం ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే ఆలూరు ను అభివృద్ధి చేసి చూపిస్తానని ఆలూరు నియోజక వర్గం టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని నేమకల్లు గ్రామమునందు మండల టీడీపీ కన్వీనర్ రాయచూరు షేక్షావలి ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకుల సమావేశమును నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో దాదాపు 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయలేకపోతున్నామని నియోజకవర్గంలోని టీడీపీ నాయకులందరూ కలిసిమెలిసిగా ఉంటూ ఐకమత్యంతో ముందుకు వెళ్లి ఆలూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలన్నారు. ఆలూరు నియోజకవర్గానికి టీడీపీ ఇన్చార్జిగా ఉన్నప్పుడే ఆలూరు నియోజక వర్గం అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అదే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నుకుంటే నియోజక వర్గాన్ని సస్యశ్యామలంగా ఉంచుతానన్నారు. నియోజకవర్గానికి వేదవతి ప్రాజెక్టు, నగర డోన రిజర్వాయర్ తో పాటు హంద్రీనీవాకు తూము ఏర్పాటు చేయిస్తానని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని కనుక ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడల ముందుండి ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏరూరు మహేష్, తిమ్మయ్య , వన్నాల ఆంజనేయులు , కిష్టప్ప, అంపయ్య , చిప్పగిరి మాజీ జడ్పిటిసి సభ్యులు ఏరూరు మీనాక్షి నాయుడు, ఆలూరు తాలూకా తెలుగు మహిళ అధ్యక్షురాలు శ్రీ లక్ష్మీ , చిప్పగిరి ఎంపి సభ్యులు రజిని, నేమకల్లు రవికుమార్, మండల మాజీ కన్వీనర్ భీమ లింగప్ప, కుందన గుర్తి సర్పంచ్ పురుషోత్తం, బంటన హాల్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు

విశాలాంధ్ర-చిప్పగిరి: మండల పరిధిలోని నేమకల్లులో మండల తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్ హాజరయ్యా రు. అందులో భాగంగానే వైసీపీ నుండి టీడీపీలోకి వలసల బాట పట్టారు. మం డల పరిధిలోని మండల పరిధిలోని కాజీపురం-10, బండనాల-15, నేమకల్లు-25, దౌల్తాపురం-10 కుటుంబాలు వీరభద్రగౌడ్ సమక్షంలో తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ వీరభద్ర గౌడ్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరభద్రగౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించడం, గ్రామాలభివృద్ధి చెందు తాయన్న ఉద్దేశంతోనే పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ షేక్షావలి, నేమకల్లు రవికుమార్, బంటన హాలు సురేష్, కాజీపురం ఓబయ్య, దౌల్తాపురం రామాంజనేయులు, చిరంజీవి, హరి, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 06, ఏప్రిల్ 2024

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కౌన్సిలర్ హుస్సేన్‌భాష

హాజరైన భూమా అఖిలప్రియ, భార్గవ్‌రామ్, భూమా విఖ్యాత్‌రెడ్డి, సీపీ వాసు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో శుక్రవారం ముస్లిం సోదరులకు బిబిఆర్ షరీఫ్ , కౌన్సిలర్ హుస్సేన్ భాష ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఇఫ్తార్ ఇందులో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, తాలూకా టిడిపి యువ నాయకులు భార్గవరామ్, భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు సివి శ్రీనివాసరెడ్డి (వాసు) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లింలతో కలిసి ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. దువా చేశారు. అనంతరం భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు స్వయంగా ఆహార పదార్థాలు వడ్డించారు. అనంతరం అఖిలప్రియ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాని, అనంత రామ సుబ్బారెడ్డి, రామశేఖర్ రెడ్డి, బొమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బిఎస్. రవికాంత్ ప్రసాద్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధాని, రక్షణ శాఖ, నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీనియర్ న్యాయవాదులు జయరాజ్, ఓంకార్, మాదన్న,చంద్రుడు మహిళ ప్రతినిధి సుమనారాణి, వినియోగదారుల ఫోరం నెంబర్ నారాయణరెడ్డి, రాముడు బీసీ శేషన్న,రాజేష్‌లు పాల్గొన్నారు.

తండ్రిని మించిన తనయుడిగా ఏరాసు రాజకీయ ప్రస్థానం

దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబంగా గుర్తింపు
కాంగ్రెస్ పెద్దల ఆహ్వానంతో ఏరాసు పయనం ఎటువైపు

విశాలాంధ్ర-వెలుగోడు :ఏడు దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన ఏరాసు అయ్యపు రెడ్డి కుమారుడు మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాపరెడ్డి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తన రాజకీయ ప్రస్థానాన్ని ఎటువైపు నుంచి ప్రయాణిస్తాడోనని ఉమ్మడి కర్నూలు జిల్లాల్లోని రాజకీయ విశ్లేషకులకు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. ఏరాసు ప్రతాప రెడ్డి వివాద రహితుడుగా, ఎలాంటి మచ్చలేని అవినీతి రహిత నాయకునిగా, సౌమ్యుడుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పేరుంది. ఆత్మకూరు, శ్రీశైలం నియోజకవర్గాల నుండి ఏరాసు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 1994 లో బుడ్డా వెంగళ రెడ్డి పై , 1999 సంవత్సరంలో బుడ్డా వెంగళ రెడ్డి కోడలు బుడ్డా శైలజ పై , 2004 సంవత్సరంలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి పై , 2009 సంవత్సరంలో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలుపొందడం జరిగింది. 2011 నుండి 2014 వరకు న్యాయ శాఖ మాత్యులుగా కూడా పనిచేయడం జరిగింది. 1994 జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తరఫున 26 మంది గెలుపొందితే , అందులో ఏరాసు ప్రతాప్ రెడ్డి గెలుపొందడం విశేషం. ఏరాసు ఎమ్మెల్యేగా వ్యవసాయ రంగంపై, నీటి ప్రాజెక్టులపై మంచి పట్టు గల నాయకునిగా ,రైతుల మనసు దోచుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.తాను ఎమ్మెల్యేగా , మంత్రిగా నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. రాష్ట్ర స్థాయిలో వేల్పనూరు బుడ్డా కుటుంబం అంటే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నా , వారి సొంత గ్రామానికి బ్రిడ్జి నిర్మించుకోలేక పోతే ఏరాసు హయాంలో నిర్మించారు. 30 ఏళ్ల గా బోయరేవుల గ్రామానికి బ్రిడ్జి లేక గాలేరు వాగులో మెడ లోతు నీళ్ల లో ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే ఏరాసు ప్రతాపరెడ్డి నిర్మించారు.ఇలా ఎన్నో శాశ్వత పథకాలు నిర్మించిన ఘనత ఏరాసు ప్రతాపరెడ్డి ది. రాష్ట్ర విభజన సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఏరాసు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ పార్టీకి , మంత్రి పదవికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరడంతో పాటు అప్పటి మంత్రులైన టీజీ వెంకటేష్ ,గంటా శ్రీనివాసులను తెలుగుదేశం పార్టీలోకి తీసుకొని రావడం జరిగింది . తదుపరి 2014 లో పాణ్యం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు.ఏరాసు ప్రతాపరెడ్డి తండ్రి ఏరాసు అయ్యప్ప రెడ్డి న్యాయ వృత్తిలో దేశంలోనే పేరు ప్రఖ్యాతులు గాంచారు.ఆయన 1955 సంవత్సరంలో మిడుతూరు నియోజకవర్గంలో కమ్యూనిస్టు యోధుడు చంద్ర పుల్లారెడ్డి పై విజయం సాధించారు .మరల 1962వ సంవత్సరంలో మరో మారు చంద్ర పుల్లారెడ్డి పై ఎన్నికల్లో మిడుతూరు నుండి పోటీ చేసి విజయం సాధించారు.1967 సంవత్సరంలో పాణ్యం నియోజవర్గం నుండి ఎమ్మెల్యేగా ఏరాసు అయ్యపు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.1972 సంవత్సర ఎమర్జెన్సీ కాలంలో జనతా పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.1977 సంవత్సరంలో పాణ్యం నియోజకవర్గం నుండి బలరామిరెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు.1983 వ సంవత్సరంలో నందమూరి తారక రామారావు అభ్యర్థన మేరకు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కోట్ల విజయభాస్కర రెడ్డి పై టిడిపి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు.అయ్యప్ప రెడ్డి పి.ఎ.సి కమిటీ చైర్మన్(పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్) గా విధులను కూడా నిర్వహించారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీశైలం నియోజకవర్గం లేదా నంద్యాల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల తోపాటు ,ఢిల్లీ నుంచి కాంగ్రెస్ అధిష్టానం కూడా ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాలో బంధువర్గంతో పాటు, తాను తన తండ్రి పోటీ చేసిన నియోజకవర్గం కావడంతో గెలుపు సాధ్యమైతుందని అంటున్నారు. శ్రీశైలం, నంద్యాల నియోజకవర్గం లలో ఏరాసు అనుచర వర్గం, ముస్లిం మైనార్టీలు అభిమానులు ఏరాసు ఈ ప్రాంతాల్లో పోటీ చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది.ఏది ఏమైనాప్పటికీ ఏ రా సు ప్రతాపరెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు సన్నిహితంగా ఉండడం ఒక ఎత్తైతే ,కాంగ్రెస్ పార్టీ తనకు రాజకీయ జన్మ ఇచ్చిన పార్టీగా ఉండడం, ఢిల్లీ అధిష్టానం తోపాటు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి పోటీ చేయాలంటూ కోరుచున్నారని తెలిసింది. మరి ప్రస్తుతం ఏరాసు ప్రతాపరెడ్డి ఏ పార్టీ తో ప్రయాణం చేస్తారో నని అభిమానులు , కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించి ఆశీర్వదించండి

విశాలాంధ్ర-కోసిగి : వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించి ప్రజలు ఆశీర్వదించాలని మండల వై సీపీ ఇన్చార్జి మురళిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక 9 వార్డులో గడపగడపకు ప్రచా రం నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రతివార్డులో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రోడ్లు వేయించారని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు.అర్హులైన ప్రతిఒక్కరికి నవరత్నాల ద్వారా పథకాలు అందించామని ప్రజలు గుర్తుపెట్టుకుని ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకోరావాలన్నారు. టీడీపీ నాయకులు కల్లబొల్లి మాటలతో అమలు కానీ హామీలు ఇస్తుంటారని వారిని ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీఅమూల్యమైన రెండు ఓట్లను వైసీపీ ప్రభుత్వానికి వేయాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు బెట్టన్నగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జగదీష్‌స్వామి, హెూలగుంద కోసిగయ్య , ఎంపిటిసి వీరస్వామి , రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కోసిగి: టీడీపీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకులు రామకృష్ణరెడ్డి, ముత్తురెడ్డి, రామిరెడ్డి, జ్ఞానేష్, రామకృష్ణలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వందగల్లులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఏ అభివృద్ధి జరగలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో భవిష్యత్తు గ్యారెంటీ వంటి వాటిని వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలోని మహిళలు నీరు వదలక దాదాపు వారం రోజులు అయిందని పెద్దఎత్తున మొర పెట్టారు. కనీసం నీటి సౌకర్యాలు కూడా తీర్చలేని ఈ వైసీపీ ప్రభుత్వాన్ని,బాలనాగిరెడ్డిని ఇంటికి పంపించాలని, టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పల్లెపాడు సర్పంచ్ రాజేంద్రనాయుడు, వందగల్లు నరసింహులు, లింగమూర్తి, లింగన్న, అరివిలి.వీరేష్, సొట్టయ్య, భీమన్న, హనుమంతు, బుజ్జి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు స్వచ్ఛందంగా ఓటేయాలి

విశాలాంధ్ర-హెూళగుంద: మండలంలో మే 13న జరిగే అసెంబ్లీ పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు వంద, వాగలి, మద్ది లింగదహళ్లి, గజ్జెహళ్లి, పెద్ద గోనెహాలులో శుక్రవారం పోలీసు కవాతు నిర్వహించారు సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలు లేకుండా పోలీసులు గట్టిగా వహించామని ఎన్నికల్లో ఎవరైనా అలజడి కి పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు అక్రమ సార నిరోధానికి చర్యలు చేపట్టామని అన్నారు పోలీసు కవాతులో ఎస్సై పెద్దయ్య నాయుడు, పోలీసు కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

శుద్ధ జల చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -కల్లూరు: సి.క్యాంప్ ప్రార్థన మందిరం వద్ద శుద్ధజల చలివేంద్ర ప్రారంభించారు ఈ మేరకు శుక్రవారంకీర్తిశేషులు గుంతాల లక్ష్మణస్వామి గుంత విజయ లక్ష్మి శేషమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు మినరల్ వాటర్ చలివేంద్ర ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిధులుగాముఖ్య అతిధులు శ్రీనివాసులు అడిషనల్ ఎస్పీ సిఐడి ప్రత్యేక ఆహ్వానితులు కే పవన్ కిషోర్ సిఐ కర్నూల్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రెండు నెలలు పాటు చలివేంద్రం కొనసాగిస్తున్నారు.చలివేంద్రం ప్రారంభం విచ్చేసి చలివేంద్రమును ప్రారంభించారు. చలివేంద్రమును ఏర్పాటు చేయడంలో ప్రధానంగా రామ్మూర్తి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంఘ సభ్యులు, చర్చి పాస్టర్ కరుణ సాగర్ సంఘ పెద్దలు భాస్కర్ ప్రవీణ్ హాజరయ్యారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కుటుంబ సభ్యులు వారిని అభినందించారు . ఈ కార్యక్రమంలో రామ్మూర్తి ఫ్రెండ్స్ శౌరి, భరణి ,హేమంత్, నాగరాజు, జగదీష్ ,ఐ జి ఎం ఎం బాల్ బ్యాట్మింటన్ ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలంపియాడ్ సత్తాచాటిన విద్యార్థి

విశాలాంధ్ర - నంద్యాల: సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు హైదరాబాద్ నగరం నందు నిర్వహించిన సివి రామన్ మాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ అవార్డు ఫెస్టివల్ నందు నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాల్ నందు గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి పి.సరయు మ్యాథ్స్ ఒలంపియాడ్ నందు ఉభయ తెలుగు రాష్ట్రాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించి గోల్డ్ మెడల్ తో పాటు నగదు పారితోషకాన్ని అందుకోవడం జరిగింది. గోల్డ్‌మెడల్ రాయల సీమలో వరసగా రెండోసారి అందుకున్న ఏకైక విద్యార్థి సరయు అని సుచిర్ ఇండియా వ్యవస్థాపకులు లయన్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ అవార్డు పెస్ట్ కు డిఆర్డిఓ చైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, సినీ గేయ రచయిత చంద్రబోస్ అతిథులుగా విచ్చేసి విజేతలకు జ్ఞాపికతో పాటు ప్రశంశాపత్రాలను అందించి వారి విజయాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ పి. షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ మా స్కూల్ నందు బ్రెయిన్ బాక్స్ ఒలంపియాడ్, ఐఐటి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంచే డిజిటల్ క్లాసుల ద్వారా బోధన చేస్తూ విద్యార్థులు విజ్ఞులుగా, స్టేట్ ర్యాంకర్స్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు.

డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు డీహెచ్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టీ.వీరేష్ తెలిపారు .ఈ కార్యక్రమానికి హాజరైన వారికి డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేశారు. . శుక్రవారం బాబూజీ జయంతి సందర్భంగా తిమ్మారెడ్డి బస్టాండ్ వద్ద ఉన్న బాబూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం పక్కనే సందర్శకుల సహాయార్థం మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో బాబూజీ కీలక పాత్ర పోషించాడన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికైన తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని తెలిపారు. భారత దేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో బాబుజీ అందించిన సహకారం మరువలేనిదన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన పదవీకాలంలో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం బాబుజీ జీవితంలో ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం అని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా సమస్యలు ఏ. విజయ్ పట్టణ అధ్యక్షులు టి.వంశీ నాయకులు పులిరాజు, గణేష్, రమేష్, మణికంఠ , పులిగేష్ తదితరులు పాల్గొన్నారు.

అంటరానివారి శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబు జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర-తుగ్గలి: బాబు జగ్జీవన్ రామ్ ఒక జాతీయ నాయకుడు,స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం,విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది,విశిష్ట కేంద్ర మంత్రి,సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడైన వక్త అని ఆర్.ఐ సుధాకర్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలో బాబుజగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఏప్రిల్ 1908న జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ జన్మదినాన్ని రాష్ట్రం మొత్తం జరుపుకుంటుందని ఆర్.ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.బాబు జగ్జీవన్ రామ్ ఒక ప్రముఖ భారతీయ కార్యకర్త,రాజకీయ నాయకుడు, అతను షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడాడన్నారు. బాబు జగ్జీవన్ రామ్ బీహార్‌లో అంటరానివారు గా పరిగణించబడే కులంలో జన్మించాడని సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత అతని సామాజిక కార్యాచరణ అతన్ని నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి తీసుకెళ్లిందని తెలిపారు.బాబు జగ్జీవన్ రామ్ 1936 నుండి పార్లమెంటేరియన్ అయ్యాడని మరియు 1986 వరకు పనిచేశాడన్నారు.ఇది 50 సంవత్సరాల నిరంతర పార్లమెంటరీ సేవ యొక్క రికార్డని అన్నారు.1935లో అంటరానివారిగా పరిగణించబడే కమ్యూనిటీకి సమానత్వాన్ని పొందేందుకు కట్టుబడి ఉన్న ఆల్-ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌ని స్థాపించడంలో అతను కీలకపాత్ర పోషించాడన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జవహర్‌లాల్ నెహ్రూ యొక్క తాత్కాలిక ప్రభుత్వ మొదటి మంత్రివర్గంలో సభ్యుడుగా భారత రాజ్యాంగ సభ సభ్యునిగా పనిచేశాడని తెలిపారు. అతి పిన్న వయస్కుడైన మంత్రి కూడా బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.1970 నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా మరియు 1977 నుండి 1979 వరకు ఉప ప్రధాన మంత్రిగా పనిచేశాడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన దళితుల ఐకాన్ స్థాయికి ఎదిగిన ఆయన 1986లో మరణించే వరకు పార్లమెంటులో పనిచేశారన్నారు.

ఇంటింటికి మద్యం సరఫరా చేస్తున్న అసమర్థ ప్రభుత్వం -బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర-బనగానపల్లె : రాష్ట్రంలో ఎక్కడ కూడా మద్యం లేకుండా చేస్తా అని చెప్పి అందలం ఎక్కి ఇప్పుడు ఇంటింటికి మద్యం, సారాయి బుడ్డి సరఫరా చేస్తూ ప్రజలను వంచించిన అసమర్థ ప్రభుత్వం ఈ సైకో ప్రభుత్వం అని బనగానపల్లె టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం నాడు యనకండ్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో ఇందిరా రెడ్డి పాల్గొన్నారు. బీసీ ఇందిరా రెడ్డికి స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజావేదికపై గ్రామ ప్రజలను ఉద్దేశిస్తూ ప్రసంగించిన బీసీ ఇందిరా రెడ్డి, గతంలో మద్యం అనేదే లేకుండా చేస్తా అని చెప్పి, ఇప్పుడు ప్రతి గ్రామంలో మద్యం బెల్ట్ దుకాణాలు వైసీపీ నాయకుల అనుచరులు యేదేచ్ఛగా విచ్చలవిడిగా నడుపుతున్నారు. మన బనగానపల్లె నియోజకవర్గంలో వైసీపీ నాయకులు కారణంగా నాటు సారాయి ఎక్కువైపోయింది అని ఆరోపించారు. అక్కడ అమ్మవడి పథకం అంటూ ఇస్తూ, ఇక్కడ నాన్న బుడ్డి పథకం క్రింద విచ్చలవిడిగా మందు సారాయి అమ్మిస్తూ పదిరెట్లు ఎక్కువ గుంజుకుంటున్న అసమర్థ ప్రభుత్వం అని మండిపడ్డారు. ఎన్నికల ముందు 2024 ఎన్నికలకల్లా పూర్తి మద్యం నిషేధం చేసి ఓటు అడుగుతాను అని ప్రగల్బాలు పలికి ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఓటు అడుగుతావ్ జగన్ రెడ్డి అని ప్రశ్నించారు.
ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, టిడిపి నాయకుడు బీసీ మదన్ భూపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

విశాలాంధ్ర- జూపాడుబంగ్లా: రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల గడప వద్దకే రావాలి అంటే జగనన్నే మరల ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపాడు గ్రామంలో కోసిక తిరుమలేష్ రెడ్డి, కోసిక తరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తాటిపాడు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని అదేవిధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాలని రాష్ట్రా ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ దార సుధీర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడి వద్దకు సంక్షేమ పథకాలు రావాలి అన్న గ్రామాలలో అభివృద్ధి పనులు జరగాలన్న త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు అధికార దాహం తప్ప వారికి అవసరం లేదని ఆయన అన్నారు ఎన్నికలవేళలో తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు వారు వస్తారని వారి అబద్దపు మాయ మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి, జెడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, జెసిఎస్ మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నాగసేనారెడ్డి, దొడ్డ సుధాకర్, దినేష్ ,హరికృష్ణ, లక్ష్మణ గౌడ్ ,వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజా ప్రతినిధులు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత హక్కుల పరిరక్షకుడు, భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ప్రజా ప్రతినిధులు ప్రజా పాలనలో ఆదర్శంగా తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో డా. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహనీయుని చిత్రపటానికి ఏవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం, షాబాద్ జిల్లా, చాంద్వా గ్రామంలో నిమ్న జాతి కులంలో జన్మించిన జగ్జీవన్ రామ్ బాల్యం నుంచే దేశభక్తిని పునికి పుచ్చుకొని జాతీయోద్యమమైన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని పరాయి పాలకులతో పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు వెంకటేష్, కాంతు, మునిస్వామి, సల్వాది రంగన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మహాదేవ్,డప్పు కళాకారులు మారేష్ ,దస్తగిరి, హమాలీ యూనియన్ నాయకులు హనుమంతు, మారెప్ప, నరసింహుడు,ఆటో యూనియన్ నాయకులు ఈరన్న గౌడ్, బబ్లు, రంగన్న, రాజు లతోపాటు 30 మంది పాల్గొన్నారు.

అణగారిన వర్గాల పెన్నిధి జగ్జీవన్ రామ్



పెద్దకడబూరు : అణగారిన వర్గాల పెన్నిధి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిక్కన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యువరాజ్, ఉపాధ్యక్షులు సతీష్, జైభీమ్ మండల అధ్యక్షులు మంచోది ఆదాము అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు ఫోరమ్ ఫర్ ఆర్టీఐ, ఎమ్మార్పీఎస్, జైభీమ్ ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో ,మరియు తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు. భారతదేశంలో దళిత, గిరిజనులకు డాక్టర్ అంబేద్కర్ కుడి కన్ను అయితే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎడమ కన్ను అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే బాబు జగ్జీవన్ రామ్ హక్కులను రూపుదిద్దుకోవడం జరిగిందని తెలిపారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వోలు వీరారెడ్డి, గురురాజారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు, జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బన్న, యోహాను, మోజస్, శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఆస్పరి : భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి వే డుకలు ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎస్సీ కాంప్లెక్స్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంజప్ప మాదిగ, మండల కన్వీనర్ రామాంజినేయులు మాదిగ, మాజీ మండల కన్వీనర్ సంజన్న మాదిగలు మాట్లాడుతూ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు. ఆయన జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. జగ్జీవన్?రాం జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను, ఆంజినయ్య, వలమన్న, బొజ్జప్ప, బాబు, రామంజిని తదితరులు పాల్గొన్నారు.

హెూళగుంద : హెూళగుంద ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడిఓ బాబూజజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు చాకలి మంగయ్య మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశ ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టి బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి ఎంతో సేవ చేశారని కొనియాడారు .జగ్జీవన్ రావ్ అడుగుజాడల్లో అందరూ నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ఎం షఫీ ఉల్లా, బాలాజీ పెట్రోల్ బంకులు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చిన్న హోటా శేషగిరి ,ఎంపీటీసీ మల్లికార్జున వైకాపా నాయకులు కోకిల తోట శేషప్ప,హనుమప్ప, గిరి, రాఘవేంద్ర యాదవ్, మల్లయ్య, దొడ్డ బసప్ప, మర్రి స్వామి, రమేష్, పంప, మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.